# తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్

జల్సాల డబ్బుల కోసం పగటిపూట బైకులపై రెక్కి
రాత్రిపూట చోరీలు
నిందితుని చాకచక్యంగా పట్టుకున్న రామగుండం పోలీసులు

వాస్తవం రామగుండం




రామగుండం దొంగతనం కేసులో పట్టుబడిన నిందితుల అరెస్టు వివరాలను గోదావరిఖని ఇంచార్జి ఏసిపి జి కృష్ణ వెల్లడించారు.పట్టుబడిన నేరస్తుల వివరాలుకాకట్ల కేశవరెడ్డి రామకృష్ణారెడ్డి సన్నాఫ్ రామకృష్ణారెడ్డి,48 సంవత్సరాలు,రెడ్డి లేబర్,చూనాల,రాజుర తాలూకా చంద్రపూర్. బాణాల విష్ణు, సన్నాఫ్ వెంకట నర్సయ్య,48 సంవత్సరాలు, విశ్వబ్రాహ్మణ,భరత్ నగర్ రామగుండం నిందితులు పట్టుబడిన విధానం దొంగతనాలు ఎలాగైనా చేదించాలని ఉద్దేశంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామగుండం ఎస్సై జి. సంధ్యారాణి తన యొక్క సిబ్బందితోపాటు,తేదీ: 10-06-2025 రోజున, రామగుండం రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద పెట్రోలింగ్ చేయుచుండగా సమయం10:45 గంటలకు నిందితులను పోలీసు వారిని చూసి పారిపోతుండగా పట్టుకుని అదుపులోకి తీసుకోనైనది.నిందితులు జల్సాల కోసం పగటిపూట బైకులపై రెక్కి నిర్వహించి తాళం వేసి ఉన్న ఇండ్లలో రాత్రిపూట నిందితుని బాణాల విష్ణు ప్రసాద్ సూచనల మేరకు, రామగుండం ఏరియాలో తాళం పగలగొట్టి సొత్తును స్వాధీనం చేసుకోవడం వారి ప్రధాన ఉద్దేశం .నిందితులపై రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలో సండే మార్కెట్ ప్రాంతం,ఏ కాలనీ,బి కాలనీ, టెంపుల్ రోడ్డు, పోచమ్మ వాడ,భరత్ నగర్,ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటోనగర్,పి టి ఎస్, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విట్టల్ నగర్లో వీరు చేసిన మొత్తం 09 దొంగతనాల కేసులు నమోదు చేయడం జరిగింది. నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు.బంగారం85.6 గ్రామ్స్,సిల్వర్ 1950 గ్రామస్,3,బైక్స్,టు మొబైల్ ఫోన్స్1 డీ జే క్యాష్ 3,670రూ. మొత్తం 16 లక్షలు.

# బురదమయమైన క్రీడా ప్రాంగణం

కాంగ్రెస్ నాయకుల చొరవతో మొరం ఏర్పాటు

మోర్తాడ్ : వాస్తవం ప్రతినిధి



మోర్తాడ్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్లోని క్రీడా ప్రాంగణం వర్షపు నీటితో బురదమయంగా మారి విద్యార్థులకు ఆటలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తోంది. ఈ సమస్యను పాఠశాల ప్రిన్సిపాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.సమస్య తీవ్రతను గుర్తించిన మానాల మోహన్ రెడ్డి, వెంటనే స్పందించి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ గిర్మాజీ గోపికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. గిర్మాజీ గోపి తక్షణమే స్కూల్ను సందర్శించి,క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం, విద్యార్థుల ఇబ్బందులను తొలగించేందుకు తగినంత మొరంను ఉచితంగా ఇప్పించే ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుప్పాల అశోక్.మోర్తాడ్ వీడీసీ అధ్యక్షులు మోతే సుభాష్.కురుమ నరేష్. గుర్రం అశోక్.నజీర్ పెద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకుల ఈ తక్షణ స్పందనను,విద్యార్థులకు ఆడుకోవడానికి మెరుగైన వాతావరణం కల్పించేందుకు తీసుకున్న చర్యలను గ్రామస్థులు అభినందించారు.

## ఘనంగా పెద్దపల్లి ముద్దుబిడ్డ
## టిఎస్ టిపిఎస్ మాజీ చైర్మన్ చిరుమిల్ల రాకేష్ జన్మదిన వేడుకలు


వాస్తవం : పెద్దపల్లి ఆర్ సి



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక జండా చౌరస్తా వద్ద బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు ఉప్పు శివకుమార్, బోయిని మనోజ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ముద్దుబిడ్డ,టీఎస్ టిపిఎస్ మాజీ చైర్మన్ డా.చిరుమిల్ల రాకేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ మాట్లాడుతూ..రాకేష్ మీరు మరెన్నో పుట్టినరోజు రోజులు జరుపుకోవాలని నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని జీవితంలోమరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనసారా కోరుతూ.వారితోపాటు యువ నాయకులు ఉప్పు శివ మాట్లాడుతూ..రాకేష్ అన్నగారు 25 సంవత్సరాలుగా పార్టీ కోసం పార్టీ సిద్ధాంతం కోసం కేసీఆర్ కేటీఆర్ ఆలోచన మేరకు అనునిత్యం పార్టీ కోసం రాష్ట్ర అధికార ప్రతినిధిగా ప్రజల తరఫున ప్రభుత్వాన్ని రాష్ట్ర అధికార ప్రతినిధిగా అనేక టివి చర్చల్లో ప్రశ్నిస్తూ..పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన విజయవంతంగా పూర్తి చేస్తు పార్టీ కోసం కష్టపడుతున్న రాకేష్ అన్నకు రానున్న రోజుల్లో ఉన్నంత పదవులు అందుకోవాలని ఆశిస్తూ..ఈ సందర్భంగా బర్త్డే కేక్ కట్ చేసి,జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్,కౌన్సిలర్స్,పెద్ది వెంకటేష్,పస్తం హనుమంతు,పెంచల శ్రీధర్,పుదారి శేఖర్, స్వామి,సింగిల్ విండ డైరెక్టర్ మేకల కుమార్,రాష్ట్ర నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు కొమరయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వైద శ్రీనివాస్, బొడ్డుపల్లి రామ్మూర్తి,విద్యాసాగర్,పెంచాల శ్రీకాంత్,గోవర్ధన్, ముత్యం లక్ష్మణ్ గౌడ్,వంశీ,వేముల నాగరాజు,కుక్క మనోజ్,రాజు,సుమన్,ప్తదితరులు పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన
## వంటేరు ప్రతాపరెడ్డి

వాస్తవం : మనోహరాబాద్



మనోహరాబాద్ మండలం లోని కూచారం గ్రామానికి చెందిన చింపుల బాలరాజు అనే వ్యక్తి కొం తకాలం క్రితం అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు.సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసు కోగా,మాజీ ముఖ్యమంత్రి,గజ్వేల్ శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో మంజూరైన 55 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి కూచారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ తో కలిసి శనివారం వారి క్యాంపు కార్యాల యంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ మాట్లా డుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలా ఉపయోగపడుతుందని అన్నా రు.చెక్కు మంజూరు చేయించిన వం టేరు ప్రతాప్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బాధ్యత కుటుంబ సభ్యులు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబురాలు

తల్లి బిడ్డల ఆరోగ్యం మన అందరి బాధ్యత
డిఆర్డిఓ కాళిందిని




వాస్తవం : పెద్దపల్లి ఆర్ సిబి

ఇందిరా మహిళా శక్తి సంబురాలల్లో భాగంగా పెద్దపల్లి మండలం లోని పెద్దకల్వల గ్రామంలో డిఆర్డిఓ కాళిందిని ఆధ్వర్యంలో అంగన్వాడీ సెంటర్ ను విజిట్ చేసి అంగన్వాడీ సెంటర్ ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రతల గురించి సభ్యులందరు హెల్త్ ఇన్సూరెన్స్ చేపించుకోవాలి అని ఎవరికైనా ఏదైనా ఆరోగ్య సమస్య లు వస్తే హెల్త్ ఇన్సూరెన్స్ వాళ్ళ అందే ప్రయోజనాల వివరించారు,ప్రభుత్వం ద్వారా అంగన్వాడీ సెంటర్లు అందించే పౌష్టికహర,ఆరోగ్య సేవలను సభ్యులకు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఏపీయం అంగన్వాడీ టీచర్స్,సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రామ పంచాయతీల
## కారోబార్ జేఏసీ కమిటీ నియామకం




వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శనివారం గ్రామపం చాయతీ కారాబార్ ఉద్యోగుల సంఘం రాజన్న సిరిసి ల్ల జిల్లా జేయాసి కమిటీ ఏర్పాటు చేశారు.ఈ కమిటీ లో జేఏసీ చైర్మన్ న్యాత నర్సయ్య,ప్రధాన కార్యదర్శి నేరోజు వెంకటరమణ, కోశాధికారి గంధం ప్రదీప్,వైస్ చైర్మన్లుగా మెంగని రాజు,దోమ కొండ కిరణ్,సహా య కార్యదర్శులుగా గౌడ రాజు, మహేందర్,కెభూపా ల్లు,ఆర్గనైజింగ్ సెక్రెటర్ లుగా ఎస్ శ్రీనివాస్. సుమ న్ లు,కార్యవర్గ సభ్యులుగా ఏను గుల వేణుగోపాలరా వు,దుర్మట్టి లచ్చిరెడ్డి,జక్కుల మ హేందర్,సీనియర్ అనుభవ అధ్యక్షులుగా కత్తి బాల య్య,అక్కల అంజ య్య,బందెల ఇస్సాక్లుగా ఎన్నిక య్యారు.ఈ కార్యక్ర మంలో జిల్లాలోని గ్రామపంచాయతీ కారోబార్ లు పాల్గొన్నారు.

### తెలంగాణ బొగ్గు గని కార్మిక రక్షణ సంఘం

# రాష్ట్ర అధ్యక్షులుగా తోడేటి శంకర్ గౌడ్ నియామకం




TELANGANA RAKSHANA SAMITHI (DEMOCRATIC)
TRS (D)
Regd.No. 56/019/2023-2024/PPS -1

REGISTERED OFFICE:
H.No.7-1-257/1, Adarsh Nagar,
Manuguru Town & Mandal
Bhadradri Kothagudem District,
Telangana State-507117. India.
telanganarakshanasamithi@gmail.com
Cell:9347189999, 9440322840

CENTRAL OFFICE:
H.No.32-77/107/F-102, SR-107,
Seetharam Nagar, Neredmet,
Medchal-Malkajgiri, Secunderabad
Telangana State-500056. India.
Cell:9347189999, 9440322840

Founder President: Shri.NARALA SATYANARAYANA, M.A

Rc.No.TRS(D)/2025/A-24 Date:

నియామక పత్రం

శ్రీ తోడేటి శంకర్ గౌడ్ గారిని
తెలంగాణ బొగ్గు గని రక్షణ సంఘం -TBGKRS
రాష్ట్ర అధ్యక్షులు గా నియమించడం జరిగింది.

**వాస్తవం : గోదావరిఖని**

తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ అనుబంధంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక రక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా గోదావరిఖనికి చెందిన తోడేటి శంకర్ గౌడ్ ను తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ నియామక పత్రం అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ లాంటి సింగరేణి సంస్థలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి హక్కుల కోసం పరిష్కరించే దిశగా సింగరేణి సంస్థ వ్యాప్తంగా ముందుండి పార్టీ బలోపేతమే దిశగా సింగరేణిలో 11 డివిజన్లలో కమిటీలు ఏర్పాటు చేసి సింగరేణి వ్యాప్తంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక రక్షణ సంఘమును బలోపేతం కొరకు పాటుపడాలని ఆకాంక్షించారు. గతంలో రామగుండం నియోజకవర్గం గోదావరిఖనిలో తోడేటి శంకర్ గౌడ్ మాజీ సింగరేణి కార్మికుడిగా కార్మిక నాయకుడిగా పలు కార్మిక సంఘాలలో పనిచేసిన అనుభవం ఉన్నందున శంకర్ గౌడ్ ను తెలంగాణ బొగ్గు గని కార్మిక రక్షణ సంఘం కు రాష్ట్రఅధ్యక్షులు గా నియమించుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ నా మీద ఎంతో నమ్మకంతో కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ రాష్ట్ర పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సింగరేణి సంస్థలో రానున్న రోజుల్లో 11 డివిజన్లో కమిటీలు వేసి కార్మిక సంఘమును బలోపేతం చేసే దిశగా ముందుకు పోతానని తెలియజేస్తున్నాను. తెలంగాణ బొగ్గు గని కార్మిక రక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా తోడేటి శంకర్ గౌడ్ ను నియమించడం పట్ల తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ హర్షం వ్యక్తం చేశారు.

# ఉత్సాహంగా సాగిన ఫ్రెండ్లీ పోలీస్, ప్రెస్ క్రికెట్ మ్యాచ్‌లు

**క్రికెట్ మ్యాచ్ లను ప్రారంభించి క్రికెట్ ఆడిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**క్రీడలు ఆహ్లాదకరం,దేహదారుఢ్యంతోపాటు మానసికోల్లాసం**




**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్లి క్రికెట్ మ్యాచ్ లలో పోలీస్ ఎ టీమ్ సిరిసిల్ల ప్రెస్ టీమ్ మధ్య,పోలీస్ బి టీమ్, వేములవాడ ప్రెస్ టీమ్ ల మధ్య ఉత్సాహంగా కొనసాగిన క్రికెట్ పోటీలు సాగాయి.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శనివారం ప్రభుత్వ కళాశాల మైదానంలో పోలీస్,ప్రెస్ మధ్య నిర్వహించే ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ప్రారంభించారు.మొదటగా పోలీస్ ఎ టీమ్, సిరిసిల్ల ప్రెస్ మధ్య జరిగిన మ్యాచ్‌లో పోలీస్ ఎ టీమ్ గెలుపొందగా,రెండవ మ్యాచ్‌లో పోలీస్ బి టీమ్,వేములవాడ ప్రెస్ మధ్య జరుగగా వేములవాడ ప్రెస్ టీమ్ గెలుపొందగా ఫైనల్ మ్యాచ్ పోలీస్ ఎ టీమ్, వేములవాడ ప్రెస్ టీమ్ అడగా మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ ఎ టీమ్ నిర్ణిత 10 ఓవర్లలో 77 పరుగులు చేయగా, వేములవాడ ప్రెస్ జట్టు నిర్ణిత 10.ఓవర్లలో 73 పరుగులు చేయగా పోలీస్ ఎ టీమ్ 4 పరుగుల తేడాతో గెలుపొందడం జరిగింది.మొదటి ప్లేస్ పోలీస్ ఎ టీమ్,రెండవ ప్లేస్ వేములవాడ ప్రెస్ టీమ్, మూడవ ప్లేస్ సిరిసిల్ల ప్రెస్ టీమ్‌లు గెలుపొందాయి. అనంతరం జట్ల సభ్యులకు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఉబహమతుల అందించారు.ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ..క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి సస్పబంధాలు ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని. ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, పాత్రికేయులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మా గోదావరి ఇసుక మాకే కావాలని నిరవదిక సమ్మె

**చేస్తున్న చెన్నూర్ ట్రాక్టర్ ఓనర్స్‌కి సంఘీభవం తెలిపిన బి ఆర్ ఎస్ చెన్నూర్ నియోజకవర్గం**



**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**

చెన్నూర్ పట్టణ కేంద్రములో గత 7 రోజులుగా సమ్మె చేస్తూన్నప్పటికి ఎంత మంది అధికారులకు విన్నపించిన గోడు పట్టించుకోవడం లేదని ట్రాక్టర్ ఓనర్ అసోసియేషన్ మండిపడ్డారు.చెన్నూర్ గడ్డ నుండి మంత్రిగామైనింగ్ శాఖకి ఉన్నప్పటికీ ఈ సమస్యను మంత్రి పట్టించుకోవడం లేదని వాపోయారు, ఇప్పటికైనా మంత్రి వివేక్ స్పందించి 2రోజులల్లో సమస్య పరిష్కరించాలని లేదంటే వారికీ మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గం అడుగడుగునా వాళ్లకు అండగా ఉంటుందని, చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జి డి ఆర్ రాజా రమేష్ హేచ్చరించారు, వివేక్ ఎన్నిక లో ఇచ్చిన హామీలను విస్మరించి ఈరోజు మాట మార్చి ట్రాక్టర్ ఓనర్స్ ని చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు, ప్రతి రోజులు వందలాది లారీలు తరాలిపోతుంటే స్థానికంగా ఉన్నటువంటి మాకు ఈ దౌర్భగ్యం ఏంటని మంత్రిని ప్రశ్నించారు, ఎప్పటికైనా స్థానిక మంత్రి స్పందించి వెంటనే ఎలాంటి షరతులు లేకుండా ట్రాక్టర్ లకు ఇసుక ఇవ్వాలని ఒకవేళ అలా చెయ్యని వెడల తప్పకుండ ట్రాక్టర్ ఓనర్స్ ఏ పిలుపు నిచ్చిన దాన్ని బాల్క సుమన్న నాయకత్వం లో.., బి ఆర్ ఎస్ పార్టీ నాయాలలుగా ముందుండి వాళ్లకు న్యాయం జరిగేంత వరకు ఊరుకునే ప్రసక్తే లేదని హేచ్చరించారు.

## నాబార్డ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**వాస్తవం : చందుర్తి**

నాబార్డ్ ఫౌండేషన్ డే,వ్యవస్థాపక 44 వ దినోత్సవ వేడుకలను చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాబార్డ్ అధికారులు జయప్రకాశ్, ఏటీఎం దిలీప్ చంద్ర,డీడీయం,కరీంనగర్ క్లస్టర్ ప్రతినిధులు వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జయ ప్రకాష్ మాట్లాడుతూ...సన్న,చిన్న కారు రైతులకు, మహిళలకు,చిన్న స్థాయి పరిశ్రమలు,గ్రామీణ ఆధార సదుపాయాల ప్రాజెక్టుల కోసం ఆర్థిక సేవలను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోశిస్తుందని వెల్లడించారు. నాబార్డ్ సహకారంతో రైతులకు, మహిళలకు ఆర్థిక సాధికారిక సాధనపై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమానికి నాబార్డ్ ఎఫ్ పి ఓ నోడల్ ఆఫీసర్ కృష్ణ,ప్రాజెక్ట్ మేనేజర్ సలావుద్దీన్,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, రైతులు,మహిళలు పాల్గొన్నారు.

## గాంధారి మైసమ్మ ముఖ ద్వారం ఏర్పాటు



**వాస్తవం : క్యాతన్ పల్లి**

సింగరేణి సహకారంతో క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గాంధారి మైసమ్మ ఆలయం సమీపంలో కమిటీ సభ్యులు ముఖ ద్వారాన్ని శనివారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, నాయకులు, మాట్లాడుతూ 2004 సంవత్సరంలో బొక్కలగుట్ట హైవే రోడ్డు అనుకోని అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేయడం జరిగిందని,అప్పటి నుండి ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరగడంలేదన్నారు.ఈ నెల 20 తేదీన గాంధారి మైసమ్మ జాతర జరుగుతుందని భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో నిర్వహించే ఈ బోనాల జాతరకు సింగరేణి, అటవీశాఖ అధికారులతో పాటు,క్యాతనపల్లి మున్సిపాలిటీ అధికారులు అన్ని రకాలుగా సహకారాలు అందిస్తున్నారని,ఈ సంవత్సరం కూడా భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గుర్తింపు సంఘం నాయకులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.



## కరోనా కష్టకాలం నుండి దాతల సహకారంతో నిర్విరామంగా అన్నదానం

1541 వ అన్నదానం

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వాస్తవం : వేములవాడ

ప్రాణాంతక కరోనా వైరస్ ప్రభావంతో ప్రారంభించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్విరామంగా అన్నదాన,సేవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. 1541 వ రోజుగా శనివారం వేములవాడ పట్టణంలోని లక్ష్మీగణపతి కాంప్లెక్స్, రాజన్న,భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు,అన్నార్తులకు అన్నదానంకార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలుగా గుమ్మడి శంకర్,గుమ్మడి రాజు జ్ఞాపకార్థం గుమ్మడి భరత్,కుటుంబ సభ్యులు,శాశ్వత దాతలు జువ్వాడి వెంకటేశ్వరరావు-స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న- సంపత్ దంపతులు,నగుబోతు రవీందర్ -జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ- సాంబశివు దంపతులు, దేవరాజు -ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ -శరత్ చంద్ర దంపతులు, శిరీష -సాయిచంద్ర దంపతులు, శర్వాణి-రవిచంద్ర దంపతులు,హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారు



లు శ్రీహర్ష,సాయికృష్ణ ల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. ఒక్క పూటైనా పేదల అన్నదానానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్ట్ సభ్యులను గాని, ఫోన్ నెంబర్ 92469 39388 కు సంప్రదించాలని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు. ఈ అన్నదాన కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు నాగుల చంద్రశేఖర్, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, పుల్లూరి కృష్ణ, గుమ్మడి వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్

కాంగ్రెస్ చారిత్రాత్మక నిర్ణయం

కాంగ్రెస్ పార్టీ వేములవాడ అర్బన్ అధ్యక్షులు పిల్లి కనకయ్య

ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ నాయకుల హర్షం

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపోటోలకు పాలాభిషేకం

వాస్తవం : వేములవాడ

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మకమైన తీసుకుందని,కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య అన్నారు. ఇచ్చిన మాటకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆమోదం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ వద్ద శనివారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపోటోలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ... దేశంలోని ఏ రాష్ట్రం కూడా కులగణన చేయలేదని, బీసీ



లకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రభుత్వమే కులగనన చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రంరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుర్రం విద్యాసాగర్,కత్తి కనకయ్య,నాయకులు రగుడు పరుశరాములు,పండగ ప్రదీప్, గాలిపెల్లి స్వామి,ఇటిక్యాల లింగయ్య,సిలువేని మల్లేశం, ప్రభాకర్,ఎర్రం సత్తయ్య,రాజిరెడ్డి,చంద్రయ్య,సుదర్శన్, ఊరడి రాంరెడ్డి,వంకాయల భూమయ్య,ఈర్నాల గణేష్, వనపర్తి దేవరాజు,మైనారిటీ నాయకులు ఇమామ్, మారుపాక సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## 14 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులు

ఉప్పల్ ఎమ్మెల్యే,కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

వాస్తవం : ఉప్పల్

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణనగర్ రోడ్ నెంబర్ 5కే లో 14 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను తిరుమలనగర్ కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని,ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి2 స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ,ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు



అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే, డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి,మల్లేష్ గౌడ్,బాలయ్య గౌడ్,రాజు,రామకృష్ణ,చారి,అంజయ్య గౌడ్,ఉల్లెం బాలరాజు, దేవేందర్ కుమార్,నిసార్ అహ్మద్ ఘోరీ,కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా రామిరెడ్డి వర్ధంతి వేడుకలు



వాస్తవం : వలిగొండ

మండలంలోని సంగెంకు చెందిన స్వర్గీయ కామ్రేడ్ నోముల రామిరెడ్డి శనివారం 19 వ వర్ధంతి సందర్భముగా ఆయన స్థూపం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ రామిరెడ్డి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, పేద ప్రజలకు ఎంతో సేవ చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాల్ రాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ఏనుగు సాయి రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, కేసరి రాం రెడ్డి, బద్దం సంజీవ రెడ్డి, ఉందాడి సత్యనారాయణ, వారికుప్పల మల్లేశం, భీమనబోయిన జంగయ్య, నర్సింహా, రాం రెడ్డి, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్‌కు సంతోషం వ్యక్తం చేసిన కాలనీ వాసులు




వాస్తవం : ఉప్పల్

నాచారం డివిజన్ న్యూ రాఘవేంద్ర నగర్ లో 20 లక్షల రూపాయల వ్యయంతో రాఘవేంద్ర నగర్ నుండి ఇందిరానగర్ వెళ్లే దారిలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ పనులు పరిష్కరించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ జరుగుతున్న పనులను కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ శనివారం పర్యవేక్షించారు. గత కొద్ది కాలంగా పెండింగ్ లో ఉన్న ఈ డ్రైనేజీ,సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేసి కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్,బిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్,కట్ట బుచ్చన్న గౌడ్,చంద్రశేఖర్, నరసింహా,రవి,కాలనీవాసులు సత్తయ్య యాదవ్,వెంకటేష్ గౌడ్, రహీం భాయ్, హరీష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# లూర్దు నగర్,శాంతినగర్‌లలో దోమల బెడదా...బురద దారులు



వాస్తవం : ఫర్టిలైజర్ సిటీ

రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39 వ డివిజన్ లూర్దు నగర్, శాంతినగర్ పరిసర ప్రాంతాలలో దోమల బెడదా, బురదతో కూడిన దారుల మాయం అయి స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క ప్రక్క ఆర్. ఎం. సి. వంద రోజుల ప్రణాళికతో వాడ, వాడ లలో గుంతలు, మురికి కాలువలు శుభ్రం చేస్తున్నామని విరివిగా ప్రచారం చేస్తున్న క్రమంలో స్థానిక లూర్దు నగర్, శాంతి నగర్ వైపు మంత్రం చూడకుండా దాటేసి వెళ్తున్నారని స్థానికులు వాపోతున్నారు. మరో ప్రక్క ఇష్టం ఉన్నపుడు కరెంట్ కట్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. స కాలంలో పన్నులు కట్టాలని వార్షిక సంవత్సరంలో మాత్రం ఇంటింటికి తిరిగి ప్రచారం చేసి పన్నులు వసూలు చేసారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు లేక బురదలో రాకపోకలు సాగిస్తున్నామని భాదను వ్యక్తం చేస్తున్నారు. చెత్త డబ్బాలు కూడ పెట్టడం లేదని తెలిపారు. రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ సంబధిత అధికారుల స్థానిక నాయకులు వెంటనే స్పందించి రోడ్ల సమస్యలను పరిష్కరించాలని విన్నవించుకుంటున్నారు.

# జోగిపేట ఆసుపత్రికి కాయకల్ప అవార్డు



వాస్తవం : అందోల్

జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కాయకల్ప అవార్డు దక్కింది. కాయకల్ప పరిశీలనలో భాగంగా జోగిపేట ఆసుపత్రికి 83% మార్కులతో లక్ష రూపాయల పురస్కారం అవార్డు దక్కింది, ఇందులో బాగానే గత నెలలో పరిశీలనకు వచ్చిన అధికారులకు ఆసుపత్రి పనితీరు శానిటేషన్ బాగుండడంతో ఆసుపత్రికి అవార్డు దక్కింది. ఇందులో బాగానే సదాశివపేట ఆసుపత్రికి 80 శాతంతో నారాయణఖేడ్ ఆసుపత్రికి 72%తో, మిర్జాపూర్ ఆస్పత్రికి 72 శాతంతో కరస్ గుత్తి ఆసుపత్రికి 71 శాతంతో నిలిచాయని. ఈ పురస్కారం రావడానికి సహకరించిన ఆసుపత్రి సిబ్బంది ,డాక్టర్లకు, డి సి హెచ్ ఎస్ డాక్టర్ సంగారెడ్డి కి జోగిపేట్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ సౌజన్య ధన్యవాదాలు తెలిపారు.

# ఆధునిక మౌలిక సదుపాయాలతో పోలీస్ శాఖ మరింత పటిష్టం

## వీర్నపల్లి పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి పూజ



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణను మరింత బలోపేతం చేయడానికి నూతనంగా ఏర్పాటు చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వీర్నపల్లి పోలీస్ స్టేషన్ భవన కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు స్థలం కేటాయించగా, అట్టి స్థలంలో ముఖ్య అతిథులుగా హాజరైన రాజన్న సిరిసిల్లజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే శనివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. వీర్నపల్లి లో రెండు ఎకరాలలో నూతన పోలీస్ స్టేషన్ భవనం కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు కేటాయించడం జరిగిందని తెలిపారు.జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న ప్రాంతం వీర్నపల్లి అని, ఈప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం యంత్రాంగం భాధ్యత అని అన్నారు. పేద ప్రజలకు న్యాయం చేకూర్చేలా పోలీసులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కోరారు.జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ....ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసు శాఖ ముందంజలో ఉందన్నారు.పోలీసు వ్యవస్థలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన భద్రత వ్యవస్థను నెలకొల్పడం జరుగుతుందని, శాంతి భద్రతల ఎక్కడ అదుపులో ఉంటాయో అక్కడ అభివృద్ధి సాధ్యమని అన్నారు. శాంతిభద్రతలను పర్యవేక్షించడంలో భాగస్వామ్యమై ప్రజలకు మరింత రక్షణగా ఉంటూ వీర్నపల్లి మండల ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో మండల కేంద్రంలో నూతన హంగులతో పోలీస్ స్టేషన్ భవనం కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు కేటాయించిన స్థలంలో భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కె కె మహేందర్ రెడ్డి, ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్, ఎస్ఐ లు లక్ష్మణ్, రమాకాంత్, ఎల్లగౌడ్, రాహుల్ రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై హర్షం వ్యక్తం చేసిన నెమలి అనిల్ కుమార్



వాస్తవం : ఉప్పల్

ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మల్లాపూర్ డివిజన్, నాచారం డివిజన్,మీర్పేట్ డివిజన్ లోని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు మల్లాపూర్ లోని ఎలిఫెంట్ సర్కిల్ లో పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ మాట్లాడుతూ,రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది అని,ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర క్యాబినెట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కల్పించేందుకు ఆమోదం తెలుపడం హర్షించదగ్గ విషయం అని,ఇందుకు మనమంత కృతజ్ఞత కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ,మల్లిఖార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కృతజ్ఞతలు తెలియజేస్తూ,చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్,మిర్పేట్,నాచారం డివిజన్ లు కాంగ్రెస్ బిసి నాయకులు,సినియర్ నాయకులు,అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ,ఎస్సి,ఎస్టి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.5 లక్షలతో వాటర్ పైప్‌లైన్‌కు శ్రీకారం



వాస్తవం : ఉప్పల్

రామంతపూర్ డివిజన్‌లోని ఇంద్రనగర్ శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ లైన్ లో అత్యవసరంగా రూ. 5 లక్షలతో కొత్త వాటర్ పైప్‌లైన్ శాంక్షన్ పనులకు శనివారం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు చేతులమీదగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ,గత నెలలో శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం నుండి నెహ్రూ నగర్ బద్దిపోచమ్మ దేవాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి ప్రారంభోత్సవం జరిగిన విషయం తెలిసిందే నిర్మాణ ప్రాంతంలో వాటర్ పొల్యూషన్ సమస్య తలెత్తడంతో,రోడ్డు పనులను తాత్కాలికంగా నిలిపివేసి,కొత్త వాటర్ పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించబడింది.అందులో భాగంగా పైప్లైన్ పనులకు శ్రీకారం చుట్టాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ రవీందర్,సూపర్వైజర్ కిషన్, వేముల తిరుపతయ్య,భాస్కర్,ఆపిల్ శీను,శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభం

## వీర్నపల్లిలో పలు పనుల పరిశీలించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీర్నపల్లి మండల కేంద్రంలో చేపడుతున్న రహదారి పనుల పరిశీలించారు. అనంతరం రంగంపేట గ్రామ శివారులోని జంపన్న వాగును సందర్శించి, పూడిక తీసి, నీరు నిలువుండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈజీఎస్ లో భాగంగా అభివృద్ధి చేసి, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంఛార్జి కె కె మహేందర్ రెడ్డి, ఎస్పీ మహేష్ బి గితే, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం, తహశీల్దార్ ముక్తార్ పాషా, మండల ప్రత్యేక అధికారి జిల్లా యువజన క్రీడల అధికారి ఎ రాందాస్, ఎంపీడీవో వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



వాస్తవం : వలిగొండ

మండలకేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో మంత్రి మండలి క్యాబినెట్ సమావేశంలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తున్న సందర్భముగా స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికిపాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్, పాశం సత్తిరెడ్డి, కుంభం వెంకటపాపి రెడ్డి, పబ్బు ఉపేందర్ బోస్, ఉలిపే మల్లేశం, కంకల కిష్టయ్య, బత్తిని లింగయ్య, మైసోల్ల ప్రవీణ్, బుగ్గ ఉదయ్, కాసుల వెంకన్న, కొండూరు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## కల్లు తాగిన మత్తులో పాత కక్షలతో

# అన్నను హత్య చేసిన తమ్ముడు



కొల్చారం : వాస్తవం

కల్లు తాగిన మత్తులో పాత కక్షలతో అన్నను తమ్ముడు హత్య చేసిన సంఘటన కొల్చారం మండలం పరిధిలోని అన్సన్ పల్లి గ్రామంలో జరిగింది వసురామ్ తండాకు చెందిన రమావత్ మఖ్యం 50 రమావత్ మోహన్ అన్నదమ్ములు వీరిద్దరికి భూములు విషయంలో తగాదాలు ఉన్నాయి. ఇదే కాకుండా గత కొద్దికాలంగా ట్రాక్టర్ అదే విషయంలో సైతం వివాదం ఉంది. ఈ క్రమంలో ఉదయం అన్సాన్పల్ల కల్లు దుకాణంలో ఇద్దరి మధ్య గొడవ జరగగా కల్లు తాగి మత్తులో ఉన్న మోహన్ కల్లు సీసా పగలగొట్టి రమావత్ మఖ్యంను తమ్ముడు మోహన్ పొడిచాడు. రక్తపు మడుగులో పడి ఉన్న అతని చెయ్యితో పుడ్స్ లపై దాడి చేశాడు అతటితో ఆగకుండా మెడకు రుమాలు చుట్టి ఉరి బిగించాడు మృతుడి ని తమ్ముడు మోహన్ ఇష్టం వచ్చినట్లు అన్న మఖ్యం ను కొట్టి చంపాడు విషయం తెలుసుకున్న భార్య సంతు కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని మఖ్యం ను అతని 108లో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిశీలించిన డాక్టర్ల అతడు అప్పటికే మృతి చెందాడని వెల్లడించారు. విషయం తెలుసుకున్న కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు మానవ సంబంధాలు మంట కలిసిన వేళ అన్నను తమ్ముడు అతి కిరాతకంగా దాడి చేసి తమ్ముడు మోహన్ మృతదేని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి వద్ద కుటుంబ సభ్యులు స్థానికులు శివ పంచనామా చేయమని పోలీసులతో గొడవకు దిగారు.

# ధర్మారం ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్



వాస్తవం : ధర్మారం

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలనికి ఎస్సైగా ప్రవీణ్ కుమార్ బదిలీ పై రాగా శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారంతో కృషి చేస్తానని అత్యవసర పరిస్థితి లో పోలీస్ లకు సకాలంలో సమాచారం అందించాలని తెలిపారు. అసంఘిక కార్య కలాపాలకు పాల్పడు తున్నా వారిపై ల్యాండ్ పరిధిలో కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు జెసిబి సీజ్



వాస్తవం : ఇల్లంతకుంట

అక్రమంగా వరద కాలువ మట్టి తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు జెసిబి సీజ్ చేసినట్లు ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. గాలిపెల్లి శివారు లోని వరద కాలువ పక్కన ఉన్న మట్టినీ అక్రమంగా తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను ఒక జెసిబిని ఇల్లంతకుంట పోలీస్ టాస్క్ ఫోర్స్ పోలీసులుకు మట్టి తరలించుటకు ఎటువంటి అనుమతి పత్రాలు చూపించనందున నాలుగు ట్రాక్టర్లను జెసిబిని సీజ్ చేశారు. ఎవరు కూడా ప్రభుత్వ ప్రైవేటు భూమిలో తవ్వకాలు మట్టి తరలింపు జరుపుటకు సంబంధిత శాఖల వద్ద అనుమతి తీసుకోవాలి లేనిచో వారిపైన చట్ట ప్రకారం వాహనాలు సీజ్ చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

# భూభారతి దారకాస్తులు పెండింగ్ పెట్టొద్దు



వాస్తవం : వలిగొండ

ఇటీవల నిర్వహించిన రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన భూభారతి దారకాస్తులు పెండింగ్ పెట్టకుండా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దారకాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. తహశీల్దార్ లాగిన్ లో ఉన్న దారకాస్తులను వెంటనే పరిష్కరించాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దశరథ, డిప్యూటీ తహశీల్దార్ పల్లవి,సీనియర్ అసిస్టెంట్ మనోహర్, ఆ రైలు నాగేష్, కరుణాకర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కావలెను

నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
స్వామి చేయకుండా
ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ
అనతికాలంలోనే
అశేష పాఠకాదరణ పొంది
నిఖార్సయిన జర్నలిజానికి ప్రతీక
స్వతంత్ర పాత్రికేయానికి చిరునామాగా
నిలిచిన వాస్తవం డిజిటల్ మీడియాకు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో
పాత్రికేయులు కావలెను

రిపోర్టర్లు
జిల్లా ప్రతినిధులు

కె.ఆర్
ప్రధాన సంపాదకులు
9618616110

# 14న జరిగే సీఎం సభను విజయవంతం చేయాలి

## కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మల్లయ్య యాదవ్

వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో జులై14న జరిగే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన మల్లయ్య యాదవ్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ బహిరంగ సభ ను తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో నిర్వహించడం మనకు మన ప్రాంతం అభివృద్ధి కి పునాదిగా భావించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలలో భాగంగా నూతన రేషన్ కార్డుల మంజూరు తో పాటు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు నిద ర్శనంగా నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవం తం చేయడానికి నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి సుమారు 50 వేల మందితో నిర్వహించేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారని, అధిక సంఖ్యలో జనం తరలివచ్చి సభ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.



# జిల్లా మంత్రి నీ మర్యాదపూర్వకంగా కలిసిన బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

వాస్తవం : మేడిపల్లి

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ శనివారం జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి కార్పొరేషన్ లో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులు జరగవలసిన పనుల గురించి మంత్రితో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ కార్పొరేషన్ లో ఎలాంటి నిధులు కావాలన్నా ఎల్లవేళలా సహకరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సీసా వెంకటేష్ గౌడ్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ నిర్ణయంపై హర్షం

## బీసీ టీచర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్

వాస్తవం : ముస్తాబాద్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు నిర్ణయం తీసుకోవడం పట్ల బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. ఈ రిజర్వేషన్ బీసీలు అభివృద్ధికి మంచి అవకాశం అని, బీసీలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే రిజర్వేషన్ అనేది అత్యవసరం బీసీలు రాజ్యాధికారం పొందితేనే తప్ప వారు ఆర్థికముగా అభివృద్ధి చెందరని తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో బిసిటిఏ రాష్ట్ర కార్యదర్శి బండారు మల్లేశం ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటుకాల సుధాకర్, మండల అధ్యక్షులు కాలేరు రాజన్న, డి రాజు,పి అంజయ్య, శ్రీనివాస్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ సర్కిల్ కమిటీ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ




వాస్తవం : ఉప్పల్

ఉప్పల్ నుండి నారాపల్లి వరకు ఉన్న కారిడార్ పనులను పూర్తి చేయాలని కోరుతూ, సిపిఎం పార్టీ ఉప్పల్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో,ఉప్పల్ రింగ్ రోడ్డు నందు సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె వెంకన్న సర్కిల్ కమిటీ సభ్యులు నాగరాజు పెద్ద స్వామి ఉపేందర్ మేడ్చల్ జిల్లా మహిళా సంఘం ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు సృజన, వినోద, సిపిఎం పార్టీ నాయకులు రాజు,వజ్రయ్య,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# మురుకుంట్ల అరవింద్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



వాస్తవం : చేవెళ్ల

మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆమె సమక్షంలో కేక్ కట్ చేసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌కు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, ఆర్కేపురం డివిజన్‌కు చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణయ్య పోరాట ఫలితమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

## కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళ అధ్యక్షురాలు గుంటి సరూప

వాస్తవం : పెద్దపల్లి,ఆర్, సీ

బీసీల హక్కుల సాధనలో పోరాటం చేస్తూ అనేక విజయాలు సాధించి బీసీలకు ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో 42% రిజర్వేషన్లు సాధనలో సఫలీకృతుడైన రాజ్యసభ సభ్యుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ను కరీంనగర్ జిల్లా బీసీ నాయకులు అభినందించారు శనివారం హైదరాబాదులోని బీసీ భవన్ లో ఆర్ కృష్ణయ్యను కలిసిన కరీంనగర్ జిల్లా జాతీయ బిసి మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు గుంటి సరూప ఆర్ కృష్ణయ్య ను శాలువతో సన్మానించారు. బీసీల హక్కుల సాధనలో పార్టీలతో సంబంధం లేకుండా ఆర్ కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లకు అవకాశం కల్పించడంపై ముఖ్యమంత్రి అభినందించిన తీరు హర్షనీయమని అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున ఆర్ కృష్ణయ్య ముఖ్యమంత్రిని కలవడం మిగతా రాజకీయ పార్టీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించడం తప్పలేదని ఆమె అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వడం శుభ పరిణామం అని ఆమె అన్నారు ఈ ఆర్డినెన్స్ లో కీలక పాత్ర పోషించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మా స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యంలా కృషిని బిసి వర్గాలు మరచిపోరని ఆమె అన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



వాస్తవం : అడ్డగూడూరు

బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బిసి సెల్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. బిసిలకు 42% రిజర్వేషన్ కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మందుల సూర్య కిరణ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగులపల్లి రమేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జోజి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, ఇటుకాల చిరంజీవి, రవీందర్ రావు, పాశం సత్యనారాయణ, రాచకొండ రమేష్, పూలపల్లి సోమిరెడ్డి, విద్యాసాగర్, సోమన్న, బాలెంల సైదులు, బొమ్మగాని లక్ష్మయ్య, కడారి రమేష్, పాక సింహాద్రి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి, చెడే మహేందర్, చేడే అంబేద్కర్, కత్తుల రమేష్, పూర్ణ చందర్, రాజశేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అరబిందో కాకతీయ పాఠశాల విద్యార్థులు వ్యవసాయ క్షేత్ర పర్యటన



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సి

పెద్దపల్లి పట్టణంలోని శ్రీ అరబిందో కాకతీయ సెకండరీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులను విద్య లో భాగంగా వ్యవసాయ క్షేత్ర పర్యటనకు తీసుకవెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు స్వయంగా రైతులను కలిసి వ్యవసాయం గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసున్నారు. విద్యార్థిని విద్యార్థులు వ్యవసాయదారులను దుక్కి దున్నడం, నారుపోయడం,నాట్లు వేయడం,వివిధ పనిముట్ల వినియోగం,వ్యవసాయం లో వచ్చిన ఆధునిక పద్ధతులను వారు పడే కష్టం,అధిక దిగుబడికి తీసుకోవాల్సిన పద్ధతులను, వివిధ దశల్లో చేయవలసిన పనులను గూర్చి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు స్వయంగా నారుమడిలోకి దిగి నాట్లు వేయడం ద్వారా రైతులు పడే కష్టాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తో పాటు పాఠశాల హెడ్ మాస్టర్ సుధాకర్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ ఆర్.వి రమణారావు,డైరెక్టర్ మణి మేడం ఉపాధ్యయుల్ని అభినందించారు.






# గ్రామ అభివృద్ధి కొరకు మంత్రిని కలిసిన మాజీ జెడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్



వాస్తవం : రామగిరి

శనివారం హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన మాజీ జెడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్. ఈ సందర్భంగా ఆదివారం పేట గ్రామ అభివృద్ధికి తన సొంత భూమిని ఎస్సి కాలనీ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు అలాగే రైతు వేదిక నుండి బేగంపేట ఆర్ అండ్ బి రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు అందజేయగా సానుకూలంగా స్పందించి స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు. అడిగిన వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలిపిన మాజీ జడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్,వీరి వెంట కుటుంబ సభ్యులు యం తన్వి,ఎన్ శ్రద్ధ ఉన్నారు.

# హార్హులైన మాకు డబుల్ బెడ్ రూమ్‌లు ఎందుకు ఇవ్వరు



వాస్తవం : తంగళ్ళపల్లి

వచ్చిన పేర్లను ఎందుకు తీసెత్తరు. వర్షాలు పడితే ఉండడానికి జాగా లేక బిక్కుబిక్కు మంటూ బతికే బతుకలు మావి. మాకెందుకు ఇయ్యరు ఇల్లురోడ్డు విస్తరణలో ఇల్లు మొత్తం పోయింది. ఇల్లిస్తమని మాటిచ్చి ఇప్పుడు మాట తప్పుతరా. అర్హులమైన తమకు డబుల్ బెడ్ ఇల్లు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లెళ్ల గ్రామానికి చెందిన పలువురు మహిళలు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ ఆఫీస్ ఆవరణలో పలువురు నేతలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన మహిళలు. తమ గోడును సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కు వెళ్లబోనుసుకున్న మహిళలు. తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన కేకే,జిల్లా కలెక్టర్.